## క్లుప్తంగా

### నూతన కమిటీ ఎన్నిక

**ఆలేరురూరల్ :** పట్టణ కేంద్రంలోని క్రాంతినగర్ యువజన నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుందెన భానుచందు, ఉపాధ్యక్షులుగా చింతకింది కవికాంత్, అంబటిసతీష్, సుదగాని సాగర్, జల్లి రమేష్, మామిడాల మహేష్, ప్రధాన కార్యదర్శులుగా మెరుగు శ్రీధర్, పాశికంటి సంపత్, కోశాధికారిగా కొతారపు సాయికృష్ణలను ఎన్నకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్న రాజేష్, అరవింద్, బీరుకూరి ప్రదీప్, మహేష్, శ్రావణ్, సాయికిరణ్, హరీష్ పాల్గొన్నారు.

### తల్లిదండ్రులను విస్మరించొద్దు

**చౌటుప్పల్ :** తల్లిదండ్రులను విస్మరించొద్దని సీనియర్ సిటిజన్స్, తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి అన్నారు. రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన కందిమళ్ల రామచంద్రారెడ్డి తన ముగ్గురు కుమారులపై ఇటీవల ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేశారు. సోమవారం స్థానిక ట్రిబ్యునల్ కార్యాలయంలో కేసు విచారణ నిర్వహించారు. ఇరుపక్షాల వాదనలు విన్నారు. సమస్యను పరిష్కరించుకునేందుకు గడువు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సెక్షన్ అధికారి స్వాతి, తదితరులు ఉన్నారు.

### గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

**యాదగిరిగుట్ట రూరల్:** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో కేసరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసరి యూత్ అధ్యక్షులు రేగు బాల్‌నర్సయ్య, సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఎంపీటీసీ రేపాక మౌనిక, సమ్మక్క సారక్క వెంచర్ చైర్పర్సన్ శేషాద్రి శ్రీధర్, తాటిపాముల రవీందర్, ఎండీ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

### అమరవీరుల దినోత్సవం

**గుండాల :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అమరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీటీసీ కుంచాల సుశీల, గిరికత్తుల శ్రీనివాస్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలో జైహో ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల స్ఫూర్తి, త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ సుధాకర్, ప్రతినిధులు సుక్క అర్జున్, గణేష్, మహేష్, శ్రీనివాసులు, సతీష్, లింగయ్య, లింగస్వామి ఉన్నారు.

### బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

**ఆలేరు :** రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఆలేరు నియోజకవర్గ పాలక్ మొలుగూరి భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆలేరు నియోజకవర్గ ప్రభారీ క్లాం రవీందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, హరిశంకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అబ్బయ్య, నరేందర్, అశోక్ గౌడ్, మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి, భూపతి, తిరుమల్ రెడ్డి, అచ్చయ్య, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజమణి, మాధురి చంద్ర, లక్ష్మి, జహంగీర్, శ్యామ్, ఆనంద్, మరాఠి బీరప్ప పాల్గొన్నారు.

### రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని పూజలు



మోత్కూరు : ఆలయంలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు :** రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సోమ వారం మోత్కూరులోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన పాద యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు విజయవంతంగా పూర్తి చేసుకున్నందున హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, నాయకులు అన్నెపు నర్సింహ, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, యాకయ్య, అంజయ్య, కృష్ణారెడ్డి, అంజయ్య, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, జనార్దన్, యాదగిరి, రవి పాల్గొన్నారు.

**భువనగిరిటౌన్ :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. టీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కదువు సోమయ్య, రేహ్మాన్, మనోజ్, రఫియోద్దీన్, జగన్‌మోహన్, సలావుద్దీన్, ఆదినారాయణ, రఘుబాబు, వినయ్, ఫయాజ్, హరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ‘గుట్ట’ మున్సిపాలిటీలో అసమ్మతి!

- చైర్‌పర్సన్ వైఖరిపై అసంతృప్తి
- అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్లు
- క్యాంప్‌కు వెళ్లిన 11 మంది సభ్యులు



కలెక్టర్‌ను కలవడానికి వస్తున్న కౌన్సిలర్లు

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అసమ్మతి సెగ రాజుకుంది. మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసాన్ని కోరుతూ అధికార బీఆర్‌ఎస్‌తో పాటు కాంగ్రెస్, సీపీఐ, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు 11 మంది సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి అవిశ్వాస తీర్మానపత్రాన్ని అందజేశారు. మరో వైపు బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్‌తో పాటు మరికొందరు సీనియర్ నాయకులు మాత్రం ఎరుకల సుధనే చైర్ పర్సన్‌గా కొనసాగించాలని పట్టుబడుతున్నారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ నాయకుడు కీసరి బాలరాజు ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిశారు.

**మున్సిపాలిటీలో ఇలా..**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో నూతన కౌన్సిల్ 2020 జనవరి 27వ తేదీన ఏర్పాటైంది. ఇక్కడ 12 వార్డులు ఉన్నాయి. ఇందులో టీఆర్‌ఎస్ 4, కాంగ్రెస్ 4, సీపీఐ 1, ఇండిపెండెంట్లు 3 వార్డుల చొప్పున గెలుపొందారు. కాగా ఇండిపెండెట్‌గా 2వ వార్డు నుంచి గెలిచిన మేడబోయిన కాటంరాజుకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వడంతో ఆయన బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్నారు. 1వవార్డు నుంచి గెలిచిన మరో ఇండిపెండెంట్ బబ్బూరి మౌనిక సీపీఐతో ఉన్నారు. సీస విజయలక్ష్మి మాత్రమే స్వతంత్ర సభ్యురాలిగానే కొనసాగుతున్నారు. ఇండిపెండెంట్లు, సీపీఐ కౌన్సిలర్లు కాంగ్రెస్ కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్‌వాణి గౌడ్‌కు మద్దతు తెలిపారు. దీంతో బీఆర్‌ఎస్ పార్టీ ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిసి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీలో చురుకైన నేతగా గుర్తింపు ఉన్న ఎరుకల హేమేందర్‌గౌడ్ సతీమణి ఎరుకల సుధాను చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు.

**ఆది నుంచి వివాదాలే..**

ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ చైర్‌పర్సన్ పదవి చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ వర్సెస్ బీఆర్‌ఎస్ లాగానే ఉంది. ఎప్పుడు కౌన్సిల్ సమావేశం నిర్వహించినా కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి అధికార పక్షంపై విరుచుకుపడేది. దీంతో వారిద్దరి మధ్య తరచు వివాదాలు కొనసాగుతూ వచ్చాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న వాణి, మరో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గౌళికార్ అరుణ నవంబర్ 26న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గుండ్లపల్లి వాణికి చైర్‌పర్సన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి వచ్చినట్లు ప్రచారం జరిగింది.

**11 మంది కౌన్సిలర్లతో..**

మున్సిపల్ చైర్‌పర్సన్ కావాలన్న సంకల్పంతోనే గుండ్లపల్లి వాణిభరత్‌గౌడ్ బీఆర్‌ఎస్‌లో చేరినట్లు చర్చ జరుగుతుంది. ఈ వ్యూహంలో భాగంగానే పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తికావడంతో చైర్మన్ పీఠం కోసం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సోమవారం వాణితో పాటు వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కౌన్సిలర్లు తాళ్లపల్లి నాగరాజు, బూడిద సురేందర్, ఆవుల మమత సాయి (బీఆర్‌ఎస్), ముక్కెర్ల మల్లేష్, మాలోతు సరోజా హరీష్, గౌళికర్ అరుణరాజేష్ (కాంగ్రెస్), దండబోయిన అనిల్‌యాదవ్, బబ్బూరి మౌనిక శ్రీధర్‌గౌడ్ (సీపీఐ), సీస విజయలక్ష్మి(ఇండిపెండెంట్)లతో కలిసి కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి అవిశ్వాస తీర్మాన పత్రం అందజేశారు. అనంతరం వాణితో పాటు మరో 10 కౌన్సిలర్లు హైదరాబాద్ క్యాంపునకు తరలివెళ్లినట్లు తెలిసింది.

**సుధకు మద్దతుగా పలువురు స్థానిక నేతలు**

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన ఎరుకల హేమేందర్‌గౌడ్ సతీమణి సుధనే చైర్‌పర్సన్‌గా కొనసాగించాలంటూ యాదగిరిగుట్ట పట్టణ బీఆర్ ఎస్ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు కీసరి బాలరాజు, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, ముక్కెర్ల శ్రీశైలం, ఆకుల శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు మరో 50మంది నాయకులు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిశారు. అవిశ్వాసం పెట్టి పార్టీని చీల్చవద్దని, కలిసికట్టుగా పార్టీని, మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని కోరారు.

**ఏకపక్ష నిర్ణయాలు తీసుకునేవారు – గుండ్లపల్లి వాణి**

కలెక్టర్‌కు తీర్మానపత్రం అందజేసిన అనంతరం గుండ్లపల్లి వాణి మాట్లాడుతూ.. సుధాహేమేందర్‌గౌడ్ మూడేళ్లలో మున్సిపాలిటీని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. పైగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునేదని ఆరోపించారు.

### అందరినీ కలుపుకుపోయాను

తాజా పరిణామాల నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా మీడియాతో మాట్లాడారు. కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని కలెక్టర్‌కు అందజేస్తున్న విషయం తనకు తెలియదని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి చెప్పినట్లు ఆమె వెల్లడించారు. అవిశ్వాస తీర్మానం జరగదని ప్రభుత్వ విప్ సునీత, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి తమకు భరోసా ఇచ్చారని తెలిపారు. మూడేళ్ల కాలంలో అందరినీ కలుపుకుపోయి మున్సిపాలిటీని అభివృద్ధి చేశానన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్

## అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట :** గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని నీర్నెముల, నిధానపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు సాధించామన్నారు. మోదీ పాలనలో దేశంలో పేదప్రజల బతుకుల దుర్భరంగా మారాయన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయలబ్ధి పొందేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. నీర్నెముల మాజీ సర్పంచ్ ఆవుల ఎల్లయ్య ఎమ్మెల్యే సమక్షంలో పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌లు ముత్యాల సుజాత, గుత్తా నర్సింహారెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మ, ఉపసర్పంచ్‌లు చల్ల అనిత, నారపాక లక్ష్మణ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మందడి రవీందర్‌రెడ్డి, కడారి స్వామియాదవ్, బొల్లం సతీష్, వర్కాల మొగులయ్య, నరేందర్, రాం శివకుమార్, ఆవుల శ్రీధర్, శేఖర్‌రెడ్డి, కోటమ్మ పాల్గొన్నారు.

## కనులపండువగా సహస్ర శత ఘటాభిషేకం



జలాభిషేకం చేస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో సహస్ర శతఘటాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక చిన్నేటి నుంచి పవిత్రజలాలను, కలశాలలను తీసుకుని డప్పు వాయిద్యాలతో మహిళలు భారీ ప్రదర్శనగా వచ్చి శివలింగానికి అభిషేకం చేశారు. ఈ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తన సతీమణి కిరణ్‌జ్యోతితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, భారత లవకుమార్, రాము, రుద్ర సూర్యప్రకాశ్, యుగేంధర్, ఆడెపు అరవింద్, సీత సుధాకర్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, వెంకటేశం, నర్సింహారెడ్డి, వెంకటేశ్‌యాదవ్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, మల్లేశ్ యాదవ్, రమేశ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, సూరెపల్లి రాము, భోగ స్వామి, రావుల అనిల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**

**తుర్కపల్లి:** మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి బ్రహోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహకులు ఆయ నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ బిచ్చునాయక్, వంకరి ప్రసాద్, రాజారాం నాయక్, శేఖర్, వినోద్‌నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

**భువనగిరి :** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బండసోమారం, అనాజీపురం గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకుపాయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తుయన్నారు. అంతకు ముందు గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ నానం పద్మ, ఎదునూరి ప్రేమలత, ఎంపీటీసీ కల్పన పాల్గొన్నారు.

**అభివృద్ధి పనుల పరిశీలన**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న మైదానం పనులను , ఫుట్‌పాత్ పనులను పరిశీలించారు. క్యాంప్ కార్యాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ నంగునూరి రమణ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## కుష్టు వ్యాధి నివారణకు కృషిచేయాలి : డీఎంహెచ్ఓ



భువనగిరి : పాదరక్షలను అందజేస్తున్న డీఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు

**భువనగిరి :** కుష్టు వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని వడపర్తి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలో కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామ పరిధిలోని వ్యాధి గ్రస్తులకు ఎంసీఆర్ పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారి పాపారావు, సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, యామిని, ధరణికుమార్, జ్యోతి, సతీష్‌కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** కుష్టువ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ నూతి రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పులిగిల్ల ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ కుష్టువ్యాధి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఆశ కార్యకర్త మమత రెడ్డి ఆధ్వర్యలో కుష్టు రోగులకు పండ్లు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలిత,వాకిటి అనంతరెడ్డి, రాజు, జ్యోతి, తేజస్విని, వెంకటేశం, సువర్ణ పాల్గొన్నారు.

**మోటకొండూర్:** కుష్టు వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆరోగ్య కేంద్రం వైద్యులు మోసెస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి నివారణ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ దేవావర, సందీప్, యా కయ్య, అంజయ్య, సునీత, జగదీష్, స్వాతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి



భువనగిరి : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సరాల నిర్మల, అధికారులు



ఆలేరురూరల్ : గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్



భూదాన్‌పోచంపల్లిలో..

**భువనగిరి :** పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొండల్‌రెడ్డి, రాంపల్లి కృష్ణ, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఏపీఓ బాలస్వామి పాల్గొన్నారు.

**ఆలేరురూరల్ :** మండల కేంద్రంలో సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పుట్టమల్లేషం, బేతి రాముల, పద్మ, వెంకటస్వామి, పాము అనీత, లక్ష్మి, అలివేలు, ప్రమీల, పద్మ, సరిత పాల్గొన్నారు.


**గుండాల :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలలత, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వంగూరి కృష్ణ, కార్యదర్శి గునిగంటి రమేష్, బొడిగె లింగం, డబ్బీకార్ సాహేష్, శెట్టి శ్రీనివాస్, వంగూరి పాండు, కీర్తి సంజీవ, పండుగ సోను, గిరి, వెంకటేశ్, తండ రమేష్, బస్వరాజ్, నాగరాజు పాల్గొన్నారు.

**గాంధీ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన**

**రామన్నపేట :** మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీ ఆర్ పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం గాంధీ వర్ధంతిని సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ, బీఆర్‌ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం, సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, దోమల సతీష్, సుధీర్‌బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, భిక్షంరెడ్డి, మందడి రవీందర్‌రెడ్డి, జగన్మోహన్, సాయి, అల్లయ్య, మీర్జా అస్లాంబేగ్, అన్వర్, రామిని అంజయ్య, సందీప్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో అశోక్, ఎండీ జమీరొద్దిన్, నాగేష్, శివ, మహబూబ్, మహేశ్వరం అశోక్, లింగస్వామి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రేషన్ డీలర్ల సంఘం నాయకులు

**బొమ్మలరామారం :** రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, జిల్లా అధ్యక్షుడు ఎలగల్ల రాజయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళనలు, నిరసనలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. రేషన్ డీలర్లకు రూ.30 వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం సంఘం మండల కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వీ వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సమాఖ్య అధ్యక్షుడు దశరథ నాయక్, ఉపాధ్యక్షుడు శివ కుమార్, తాడెం అరుణ ఆంజనేయులు, ప్రకాష్, రవి, రాజు, మంగమ్మ, బాల్‌రాజ్, పద్మ, యాదగిరి పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**భువనగిరిటౌన్ :** దివ్యాగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దివ్యాంగులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలన్నారు. దివ్యాంగుల ఫించన్‌ను రూ. 10 వేలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సురుపంగ ప్రకాశ్, ఉపేందర్, స్వామి, లలిత, రజిత, మురళి తదితరులు పాల్గొన్నారు.

### ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా జ్ఞానప్రకాష్

**రాజాపేట :** ఆలేరు ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న జ్ఞానప్రకాష్‌ను రాజాపేట ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమించారు. సోమవారం జ్ఞానప్రకాష్ రాజాపేటలో బాధ్యతలు స్వీకరించారు.

**ఎంపీడీఓ గీతా రెడ్డికి సన్మానం**

**వలిగొండ :** ఉత్తమ ఎంపీడీఓగా ప్రశంసాపత్రం అందుకున్న గీతా రెడ్డిని సోమవారం ఉపాధి హామీ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరుశరాములు, హరికృష్ణ, వెంకట్ రెడ్డి, నాగార్జున, నరసింహ, శ్రీనివాస్, వెంకటేష్ ఉన్నారు.

**ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ కుమార్‌కు ..**

ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ కుమార్ ను సోమవారం కళాశాల లెక్చరర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విక్రమ్ బాబు,సోమశేకర్, సుందర్, భిక్షం పాల్గొన్నారు.

**వైద్య సిబ్బందికి..**

**గుండాల :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం వైద్య సిబ్బందిని సోమవారం ఎంపీపీ తాండ్ర అమరావతి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చింతం ప్రకాష్, శోభన్‌బాబు, రవి పాల్గొన్నారు.

**పౌర హక్కులపై అవగాహన**

**మోటకొండూర్:** మండలంలోని దిలావర్‌పూర్ గ్రామ ప్రజలకు సోమవారం పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, సర్పంచ్ మాధవి, ఆనంద్, చెక్క వెంకటేష్, బాలరాజు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

**భూదాన్‌పోచంపల్లి :** మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన బండారి బండారు వెంకటమ్మకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును సోమవారం కౌన్సిలర్ కొంగరి కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలచంద్రంగౌడ్, రాజమల్లేష్, రోషన్, రాజిరెడ్డి ఉన్నారు.

### సంక్షిప్త వార్తలు

**జరిమానా రద్దుచేయాలని వినతి**

**రాజాపేట :** మండల కేంద్రంలోని మోంటిసోరి పాఠశాలపై విధించిన జరిమానా రద్దుచేయాలని కోరుతూ విద్యార్థుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ పమేల సత్పతికి వినతి పత్రం అందజేశారు. అక్టోబర్‌లో జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని..నామినల్ ఫీజు ఇస్తామని పాఠశాల యాజమాన్యానికి తెలియజేశామని తెలిపారు.

**తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ**

**చౌటుప్పల్ :** ఇటీవల మల్కాజిగిరిలో నిర్వహించిన తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో పట్టణ కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 25 మంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని సోమవారం తైక్వాండో జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. పతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం కృష్ణ, కె.శ్రీహరి, శ్రీనివాస్, సుధాకర్, మల్లేష్, సైదులు ఉన్నారు.

**ఆర్థికసాయం అందజేత**

**వలిగొండ :** మండలకేంద్రంలోని మల్లెపెల్లికి చెందిన పల్లెర్ల ప్రకాష్ ఇటీవల మృతి చెందాడు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమకూర్చిన రూ.లక్ష ఆర్థికసాయంతో పాటు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 16వేల చెక్కును సోమవారం అందజేశారు. కార్యక్రమంలో లింగస్వామి, రవీందర్, వెంకటేశం, లక్ష్మయ్య, ప్రభాకర్, శాంతి కుమార్ పాల్గొన్నారు.

**విద్యారంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలి**

**భువనగిరిటౌన్ :** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్, కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె శివ, చింతల శివ, నరేష్, నాగరాజు, బర్రె రాజు, జలందర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**పగిళ్ల నర్సిరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం**

**చౌటుప్పల్ :** మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పగిళ్ల నర్సిరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని బీజేపీ మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి సమకూర్చిన రూ.లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, పెద్దులు, బుచ్చిరెడ్డి, దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లింగయ్య, రవీందర్ ఉన్నారు.

**ఐఎన్‌టీయూసీకి రాజీనామా**

**సంస్థాన్ నారాయణపురం:** కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీకి చౌటుప్పల్ డివిజన్ ఉపాధ్యక్షుడు కరెంటోత్ ప్రజ్ఞనాయక్, మండల అధ్యక్షుడు రాచకొండ లింగస్వామి, కంకణాగూడెం గ్రామాధ్యక్షుడు పూలమోని శంకర్, కరెంటోత్ రాజేందర్‌లు రాజీనామా చేసినట్లు సోమవారం ప్రకటించారు. కాంగ్రెస్‌లో సరైన నాయకత్వం లేకపోవడం కారణంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

### బడుగు, బలహీన వర్గాలను అణచివేసేందుకు కుట్ర

**యాదగిరిగుట్ట :** బడుగు, బలహీన వర్గాలను అణచివేసేందుకు కుట్ర చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని మాజీ ఎంపీపీ పల్లె పాటి సత్యనారాయణ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఆలేరు నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతి నిధులు, మహిళా సంఘాల నేతలు, ఆయా పార్టీల సీనియర్ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి బీజేపీతో నే సాధ్యమన్నారు. త్వరలోనే బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తుర్కపల్లి:** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో రూ.10లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులను సోమవారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, నర్సింహా రెడ్డి, నరేందర్‌రెడ్డి, పరమేశ్, బద్దునాయక్, రఘురాములు, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మండలంలోని దండుమల్కాపురంలో క్రీడా ప్రాంగణం పనులకు సోమవారం సర్పంచ్ యాదగిరి శంకుస్థాపన చేశారు. రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణ, సాయికిరణ్, దేప శ్యాంసుందర్, బల్వంత్‌రెడ్డి, మస్తాన్‌బాబు, మహంకాళి కృష్ణ, సందగళ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా శశికళ

**భూదాన్‌పోచంపల్లి :** కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా శశికళ నియామకమయ్యారు. కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ జారీ చేసిన నియామక పత్రాన్ని సోమవారం డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని శశికళ అన్నారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, నీలమ్మ పాల్గొన్నారు.

### టగ్ ఆఫ్ వార్ క్రీడా జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**మోత్కూరు :** నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన టగ్ ఆఫ్ వార్ క్రీడా జనరల్ బాడీ సమావేశంలో టగ్ ఆఫ్ వార్ క్రీడా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కా ర్యదర్శులను ఎన్నుకున్నారు. ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన ప్రతికంఠం పూర్ణచందర్‌రావును అధ్యక్షుడిగా, మోత్కూరుకు చెందిన ఎం.యాదయ్యను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

### వృద్ధులను గౌరవించాలి

**చౌటుప్పల్ :** వృద్ధులను గౌరవించాలని రెడ్‌క్రాస్ సొసైటీ మండల చైర్మన్ డిల్లి శంకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పరిధిలోని పెద్దకొండూర్ గ్రామంలోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు మనోధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. అనంతరం మండల నూతన రెడ్‌క్రాస్ సొసైటీ పాలకవర్గాన్ని ఆశ్రమ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో రమేష్, భిక్షమాచారి, మాధవరెడ్డి, మల్లేశం, వెంకన్న, సుదర్శన్, రఘు, అశోక్, మహేష్ పాల్గొన్నారు.